RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, జూలై 7, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 73 | పేజీలు: 8 | వెల : రూ.1



## 'రెడ్ కార్డ్ అంటే నాకేం తెలుసు?'

::: ఫిఫా వివాదంపై నోరు విప్పిన ట్రంప్!

## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ మౌనం ఎందుకు

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయన్న రాంచందర్ రావు

జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టలేదని విమర్శ

హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని మండిపాటు





## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

భగీరథ్‌కు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరపు న్యాయవాది వాదన

సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వివరణ

బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా అభియోగాలను సవరించినట్లు పోలీసులు వెల్లడి

నిందితుడు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రాసిక్యూషన్ వాదన

## భారత్ సరిహద్దుకు కూతవేటు దూరంలో చైనా సైనిక వ్యూహం: న్యూఢిల్లీని కలవరపెడుతున్న సరికొత్త వివాదం!

తీస్తా నది ప్రాజెక్టుపై చైనా-బంగ్లాదేశ్ ఒప్పందం

సిలిగురి కారిడార్‌కు అతిసమీపంలో నిర్మాణాలు

పెరగనున్న చైనా సైనిక-పౌర వ్యూహాత్మక జోక్యం

నిఘా, రక్షణ పరంగా భారత్‌కు సవాల్



# అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ

### పర్యాటక రంగంపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష

- తెలంగాణను అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం
- తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ఆదేశాలు
- వికారాబాద్, వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధిపై దృష్టి
- మరిన్ని ఎకో పార్కులు, ఫ్యూచర్ సిటీలో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు
- పురానాపూల్‌ను పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన

తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తారామతి బారాదరిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును - మిగతా 2వ పేజీలో





## అయోధ్య రామమందిర ప్రతిష్టను పునరుద్ధరించేందుకు చర్య

ముగ్గురు సభ్యుల కమిటీకి సీఈఓ ఎంపిక బాధ్యతలు

చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం

తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మోహన్ నియామకం

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కీలక భేటీలో నిర్ణయాలు

# హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం రంగంలోకి ఉన్నతాధికారులు



ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిన ప్రాజెక్టుపై అధికారుల దృష్టి

అనుమతులు లేవని స్పష్టం చేసిన ఇరిగేషన్ శాఖ

నిర్మాణ స్థలాన్ని సంయుక్తంగా తనిఖీ చేసిన ఉన్నతాధికారులు

విచారణ తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని వెల్లడి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరానికి తలమానికమైన హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలో అక్రమ నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణలపై అధికారులు దృష్టి సారించారు. నీటిపారుదల శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఓ నిర్మాణాన్ని చేపడుతోందని ఫిర్యాదులు రావడంతో సోమవారం ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అల నేతృత్వంలోని బృందం నిర్మాణ స్థలాన్ని సంయుక్తంగా తనిఖీ చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి తమ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని నీటిపారుదల శాఖ స్పష్టం చేయడంతో ఈ తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, పూర్తిస్థాయి విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపట్టే నిర్మాణాలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ నగరానికి చారిత్రక, పర్యావరణ వారసత్వంగా ఉన్న హుస్సేన్ సాగర్‌ను సంరక్షించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.




## లంక జైల్లో గ్యాంగ్ వార్

26 మంది మృతి! మత్తుమందుల వ్యవహారమే కారణం?

పోలీసుల తుపాకులు లాక్కొన్న ఖైదీలు



## యుద్ధవిమానాలు తోడ్కొని రాగా..

ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్న ఇండోనేసియా అధ్యక్షుడు సుబియంతో

ఇండోనేసియా గగనతలంలో ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

ఎయిర్‌పోర్ట్‌లో సాదర స్వాగతం పలికిన ఆ దేశాధ్యక్షుడు సుబియంతో

వాయిస్

మంగళవారం, జూలై 7, 2026

# భారత్ సరిహద్దుకు కూతవేటు దూరంలో చైనా సైనిక వ్యూహం: న్యూఢిల్లీని కలవరపెడుతున్న సరికొత్త వివాదం!

**తీస్తా నది ప్రాజెక్టుపై చైనా-బంగ్లాదేశ్ ఒప్పందం**

**సిలిగురి కారిడార్‌కు అతిసమీపంలో నిర్మాణాలు**

**పెరగనున్న చైనా సైనిక-పౌర వ్యూహాత్మక జోక్యం**

**నిఘా, రక్షణ పరంగా భారత్‌కు సవాల్**



బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి తారిఖ్ రెహమాన్ చైనా పర్యటనలో భాగంగా 'తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టు' (టీఆర్‌సీఎంఆర్‌పీ) సాధ్యాసాధ్యాల అధ్యయనం (ఫీజిబిలిటీ స్టడీ) కోసం ఇరు దేశాలు ఒక కీలక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఢాకా, బీజింగ్ మధ్య పెరుగుతున్న బంధానికి ఈ ప్రాజెక్టు నిదర్శనంగా కనిపిస్తున్నప్పటికీ, భారత్‌కు అత్యంత కీలకమైన, వ్యూహాత్మక సిలిగురి కారిడార్ (చికెన్స్ నెక్)కు అతి సమీపంలో చైనా అడుగుపెడుతుండటం ఇప్పుడు న్యూఢిల్లీలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తూర్పు హిమాలయాల్లో ఉద్భవించి సిక్కిం, పశ్చిమ బెంగాల్ మీదుగా బంగ్లాదేశ్‌లో ప్రవహించే 414 కిలోమీటర్ల తీస్తా నది నీటి పంపకాలపై భారత్, బంగ్లాదేశ్ మధ్య ఎప్పటి నుంచో వివాదం నడుస్తోంది. గతంలో షేక్ హసీనా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఆర్థిక ఇబ్బందులు, భారత రక్షణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ చైనా ప్రాజెక్టుకు తుది అనుమతులు ఇవ్వకుండా నిలిపివేశారు. ఆ సమయంలో ప్రాజెక్టు కోసం బిలియన్ డాలర్ల నిధులు ఇచ్చేందుకు భారత్ కూడా ప్రతిపాదించింది. కానీ హసీనా హఠాత్తుగా గద్దె దిగడం, ఆ తర్వాత వచ్చిన మొహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం కాలంలో చర్చలు నిలిచిపోవడంతో భారత్ ప్రతిపాదన మూలన పడింది. తాజాగా అధికారంలోకి వచ్చిన బీఎన్‌పీ ప్రభుత్వం మళ్లీ చైనాను చేరదీసి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించింది. 140 మిలియన్ క్యూబిక్ మీటర్ల పూడికతీత, 171 చదరపు కిలోమీటర్ల భూసేకరణ, 224 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణంతో కూడిన ఈ భారీ ప్రాజెక్టును చైనాకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ 'పవర్ చైనా' చేపట్టబోతోంది. ఈ సంస్థకు చైనా సైన్యంతోనూ, కమ్యూనిస్ట్ పార్టీ భౌగోళిక రాజకీయ లక్ష్యాలతోనూ ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయి. భారత సరిహద్దుకు కేవలం 10 నుంచి 12 కిలోమీటర్ల లోపే ఉన్న ఈ ప్రాంతంలో చైనా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల మోహరింపు భారత్‌కు పెద్ద రక్షణ ముప్పుగా పరిణమించనుంది. చైనా జోక్యంతో తీస్తా నది కేవలం సాంకేతిక నీటి వివాదంగా మిగలకుండా తీవ్రమైన భద్రతా సమస్యగా మారుతుందని రక్షణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాకిస్థాన్, చైనాల నుంచి భారత్ ఇప్పుడు ఈశాన్య సరిహద్దుల్లో ఒకేసారి రెండు వైపుల ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుందని వ్యూహకర్త తారా కర్తా ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. తీస్తా ప్రాజెక్టుపై తమ అభిప్రాయాలను ఇప్పటికే బంగ్లాదేశ్‌కు తెలియజేశామని, సరిహద్దుల్లో జరుగుతున్న అన్ని పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటూనే తమ తదుపరి వ్యూహాలు ఉంటాయని స్పష్టం చేశారు.

# 'రెడ్ కార్డ్ అంటే నాకేం తెలుసు?': ఫిఫా వివాదంపై నోరు విప్పిన ట్రంప్!



ఫిఫా ప్రపంచకప్‌లో అమెరికా ఆటగాడికి ఇచ్చిన రెడ్ కార్డ్ వ్యవహారంలో తాను జోక్యం చేసుకోవడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం సమర్థించుకున్నారు. ఆ రెడ్ కార్డ్ నిర్ణయం ఎంతమాత్రం సమర్థనీయం కాదని, టోర్నమెంట్‌లో అత్యుత్తమ ఆటగాళ్లు మైదానంలో ఉండాలనే ఉద్దేశంతోనే తాను కేవలం పునఃసమీక్ష (రివ్యూ) మాత్రమే కోరానని స్పష్టం చేశారు. వైట్‌హౌస్‌లో పిల్లల కోసం 'ట్రంప్ అకౌంట్స్' పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఘటన తర్వాత తాను ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినోతో మాట్లాడినట్లు ధ్రువీకరించిన ట్రంప్.. ఆ ఆటగాడిపై నిషేధాన్ని రద్దు చేస్తూ ఫిఫా చివరకు సరైన నిర్ణయమే తీసుకుందని అన్నారు. "నేను కేవలం రివ్యూ మాత్రమే అడిగాను, ఎందుకంటే అది అసలు ఫౌలే కాదని నేను భావించాను. ఇద్దరు గొప్ప అథ్లెట్లు ఒకరినొకరు ఢీకొట్టుకుని కిందపడ్డారంతే. అంతేగానీ ఒకరి ముఖంపై మరొకరు గుద్దినంత దారుణమేమీ అక్కడ జరగలేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, ఈ నిర్ణయాన్ని మార్చాలని తాను ఫిఫాపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదని స్పష్టం చేశారు. "ఈ నిర్ణయంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను చేసిందిల్లా రివ్యూ చేయమని అడగటమే" అని పేర్కొన్నారు. ఒక రెడ్ కార్డ్ వల్ల సదరు ఆటగాడు తదుపరి మ్యాచ్‌కు కూడా దూరమవుతాడనే విషయం తెలిసి తాను ఆశ్చర్యపోయానని ట్రంప్ చెప్పారు. "అసలు ఆ రెడ్ కార్డ్ అంటే ఏంటో నాకేం తెలియదు. ఆ రూల్ గురించి తెలిశాక.. జోక్ చేస్తున్నారా? మన బెస్ట్ ప్లేయర్ తర్వాతి మ్యాచ్ ఆడడా? అని అడిగాను" అని ట్రంప్ వివరించారు. జట్టులోని ప్రధాన ఆటగాడిని పక్కన పెడితే టోర్నమెంట్ స్ఫూర్తి దెబ్బతింటుందని ఆయన వాదించారు. "మన బెస్ట్ ప్లేయర్స్ మైదానంలో ఉండాలి. ప్రత్యర్థి జట్టు మనల్ని ఓడిస్తే, అప్పుడు వారు నిజంగా గర్వపడొచ్చు. లేదంటే అది చాలా దారుణంగా ఉంటుంది" అన్నారు. ఇదే సమయంలో ఫిఫా ప్రెసిడెంట్ ఇన్ఫాంటినోను తెలివైన, బలమైన నాయకుడిగా ట్రంప్ అభివర్ణించారు. చరిత్రలోనే అత్యంత విజయవంతమైన వరల్డ్‌కప్‌ను ఆయన నడిపిస్తున్నారని, అమెరికాలో జరుగుతున్న ఈ టోర్నీలో ప్రతి మ్యాచ్ ఒక సూపర్‌బౌల్‌లా సాగుతోందని కొనియాడారు. ఇటీవల జరిగిన మెక్సికో-ఇంగ్లాండ్ మ్యాచ్‌ను తాను చూశానని, టీవీ రేటింగులు కూడా భారీగా వస్తున్నాయని చెప్పారు. అమెరికాలో ఫుట్‌బాల్‌కు ఆదరణ వేగంగా పెరుగుతోందన్నారు. అయితే, రెడ్ కార్డ్ ఇచ్చిన రెఫరీ నిర్ణయాన్ని ట్రంప్ తీవ్రంగా తప్పుపట్టారు. "రెఫరీ నిర్ణయం చాలా దారుణం. అది అస్సలు ఫౌల్ కాదు. మ్యాచ్‌లో అంతకంటే కఠినమైన ఢీకొట్టుకోవడాలు జరిగినా ఎలాంటి శిక్ష పడలేదు" అని దుయ్యబట్టారు. క్రీడాపరమైన నిర్ణయాలను రాజకీయ నాయకులు ప్రభావితం చేసేందుకు ఇదొక సంప్రదాయంగా మారుతుందా? అని ప్రశ్నించగా.. తాను మ్యాచ్ చూసిన తర్వాత కేవలం తన అభిప్రాయాన్ని మాత్రమే వ్యక్తం చేశానని ట్రంప్ స్పష్టం చేశారు. "నేను ఇన్ఫాంటినోకు ఏం చేయాలో చెప్పలేదు. కేవలం దీనిని ఒకసారి రివ్యూ చేయాలని మాత్రమే కోరాను" అని తేల్చి చెప్పారు. అమెరికా జట్టు తన పూర్తి బలంతో తదుపరి మ్యాచ్ బరిలోకి దిగడం కోసం తాను ఎదురుచూస్తున్నానని, గెలుపోటములు ఏవైనా సమాన పద్ధతిలో జరగాలని ట్రంప్ ముగించారు.



## యుద్ధవిమానాలు తోడ్కొని రాగా..

జకార్తా: భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇండోనేసియా ప్రభుత్వం అరుదైన గౌరవం కల్పించింది. మిత్రదేశ సారథికి సాదర స్వాగతం పలికేందుకు అత్యంత అధునాతన యుద్ధవిమానాలను ఎదుర్కోలుకు పంపింది. సోమవారం ఢిల్లీ నుంచి బయల్దేరిన మోదీ విమానం ఇండోనేసియా గగనతలంలోకి రాగానే ఆ దేశానికి చెందిన ఎఫ్--16, సుఖోయ్--30 యుద్ధవిమానాలు ఎదురొచ్చి మరీ సాదరంగా జకార్తా అంతర్జాతీయ విమానాశ్రయానికి దారిచూపించాయి. ఫైటర్‌జెట్‌లు ఎస్కార్ట్‌గా వెంట రావడంపై ప్రధాని మోదీ సంతోషం వ్యక్తంచేస్తూ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌పెట్టారు. మొదలు ఎయిర్‌పోర్ట్ దాకా ఇండోనేసియా ప్రభుత్వం చేసిన సాదర స్వాగత కార్యక్రమం తన మనసును హత్తుకుందని మోదీ వ్యాఖ్యానించారు. ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే ప్రధాని మోదీకి ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోబో సుబియంతో సాదరస్వాగతం పలికారు. నలుగురు మంత్రులతో కలిసి వచ్చి?చమరీ ఆయన ప్రధానిని ఆప్యాయంగా హత్తుకుని కుశల ప్రశ్నలువేశారు. మంగళవారం సుబియంతో, మోదీ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం పటిష్టతే లక్ష్యంగా కీలక రంగాల్లో సహకారం, వాణిజ్యంపై ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఇరుదేశాల బంధాన్ని 2018లో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి ఉన్నతీకరించాక మోదీ ఇక్కడకు రావడం ఇదే తొలిసారి. "మంగళవారం సుబియంతోతో కలిసి యోగ్యకర్త నగరంలోని దేశంలోనే అతిపెద్ద హిందూ దేవాలయం ప్రభానన్‌ను దర్శించుకుంటా. ఇది ఇరుదేశాల సాంస్కృతిక సంబంధాలను ప్రతిబింబించనుంది. భారతీయులతోనూ మాట్లాడబోతున్నా. విదేశంలో భారతీయులు స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా ఉంది. విదేశంలో ఉంటూ భారత ప్రగతికి వీళ్లంతా కృషిచేయడం ఎంతో స్ఫూర్తిదాయకం. భారతీయ సంగతి తమ ఘన విజయాల ద్వారా భారత బంధాన్ని ప్రపంచ దేశాలతో బలపరుస్తున్నారు"అని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## లంక జైల్లో గ్యాంగ్ వార్

కొలంబో (శ్రీలంక): శ్రీలంకలోని నెగొంబో జైల్లో ఆదివారం మొదలైన గ్యాంగ్ వార్ 26 మంది ప్రాణాలు తీసింది. వందమంది గాయపడ్డారు. మృతుల్లో శిక్ష అనుభవిస్తున్న నేరగాళ్లతోపాటు జైలు గార్డులు కూడా ఉన్నట్లు అధికారులు సోమవారం తెలిపారు. నేరగాళ్ల గుంపులు మొదట ఆదివారం ఒకరితో ఒకరు తలపడటంతో ఈ గ్యాంగ్ వార్ మొదలైంది. అయితే సోమవారం వీరు జైల్లోని తుపాకులు కూడా లాక్కోవడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. అచ్చం సినిమాల్లో చూపినట్టుగానే మత్తుమందుల రవాణాకు సంబంధించి రెండు వైరి గ్రూపుల మధ్య వివాదంతో ఘర్షణ మొదలైనట్లు ప్రాథమిక విచారణ ద్వారా తెలిసింది. ఒక వర్గం మత్తుమందుల రవాణాకు పాల్పడతూండగా ఇంకో వర్గం దాన్ని వ్యతిరేకించింది. వర్గం సమాచారం ప్రత్యర్థి వర్గానికి ఎవరు అందించారన్న విషయమై ఘర్షణ మొదలైనట్లు తెలిసింది. ఆదివారం రెండు వర్గాల వారు కలబడటంతో 20మంది వరకూ మరణించారు. ఆ తరువాత కొందరు మహిళ ఖైదీలు ఆదివారం రాత్రి జైలు పైకప్పుపై నిరసన ప్రదర్శన నిర్వహిస్తూండగా అది పాక్షికంగా కూలిపోయింది. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు కొన్ని ప్రయత్నాలు చేసినా అవి పెద్దగా ఫలించలేదు. ఈ నేపథ్యంలో సోమవారం కూడా జైల్లో ఆందోళనకర పరిస్థితులు కొనసాగాయి. తొలి రోజు ఘటనలకు వ్యతిరేకంగా నిరసనలకు దిగిన ఖైదీలు జైలు ఆయుధాగారంలోకి చొరబడి తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. కాల్పులు జరిపారు. ఫలితంగా నలుగురు గార్డులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు నెగొంబో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లుగా తెలుస్తోంది.

## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారు



జనసంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తదితర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆ అవినీతిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. మరోవైపు హైడ్రా కూల్చివేతల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని... ఎంఐఎం నేతలకు చెందిన ఫాతిమా విద్యాసంస్థల అక్రమ కట్టడాలపై కోర్టులు తప్పుబట్టినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ వల్లే ఈ పక్షపాతమని... హైడ్రా అందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయాలని, లేనిపక్షంలో విపక్షాల అక్రమాలపై రాష్ట్రవ్యాప్త పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం వాదనలు ముగిశాయి. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరపు న్యాయవాది కోర్టును కోరారు. నిందితుడి తండ్రి కేంద్ర మంత్రి కావడంతో కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. ఇంకా పలువురు సాక్షులను విచారించాల్సి ఉందని తెలిపారు. ఈ దశలో బెయిల్ మంజూరైతే వారిపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. భగీరథ్ జైలులో ఉంటేనే దర్యాప్తు పారదర్శకంగా సాగుతుందని పేర్కొన్నారు. మరోవైపు పేట్‌బషీరాబాద్ పోలీసులు దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక అంశాలను ప్రస్తావించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన తర్వాత ఆరోపణల తీవ్రత దృష్ట్యా అభియోగాలను సవరించినట్లు కోర్టుకు వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం పెంచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.

## అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ..

పూర్తిస్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని, అక్కడి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి యాదాద్రి తరహాలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణహిత పర్యాటకానికి ప్రాధాన్యమిస్తూ 'క్యూర్' పరిధిలోని అటవీ భూములను 'ఎకో టూరిజం' కింద అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. పాతబస్తీలోని చారిత్రక పురానాపూల్ వంతెనను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే అక్కడి ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటక జోన్‌గా మార్చాలని అధికారులకు తెలిపారు.

## ఆలయానికి కొత్తగా సీఈఓ

అయోధ్య: రామమందిర ఉద్యమాన్ని ముందుండి నడిపించిన బీజేపీ, సంఘ్ పరివార్‌లు అయోధ్య రామమందిరంలో కోట్ల రూపాయల చందా చోరీ ఉదంతంతో మసకబారిన ఆలయ ప్రతిష్ట పునరుద్ధరించేందుకు నడుంబిగించాయి. ఆలయ నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా కొత్తగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈఓ) పదవిని ఏర్పాటుచేయాలని సోమవారం జరిగిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కీలక భేటీలో నిర్ణయించారు. సీఈఓ పదవికి అర్హతలున్న వ్యక్తి ఎంపిక బాధ్యతలను ముగ్గురు సభ్యుల కమిటీకి అప్పగించారు. ఈ కమిటీలోకి సభ్యులుగా విశ్రాంత న్యాయమూర్తి ప్రమోద్ కోహ్లీ, విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ విష్ణుకాంత్ చతుర్వేది, ట్రస్టీ సురేశ్ హవారేలను తీసుకున్నారు. లక్షలాది మంది భక్తులు సమరి?పంచిన నగదు, స్వర్ణాభరణ కానుకలను కాజేసిన ఉదంతంలో నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాచేస్తూ చంపత్ రాయ్ తీసుకున్న నిర్ణయాన్ని సోమవారం ఆలయ కాంప్లెక్స్‌లోని గెస్ట్‌హౌస్‌లో మధ్యాహ్నం మూడుగంటలపాటు జరిగిన భేటీలో ట్రస్ట్ సభ్యులు ఆమోదించారు. ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామానూ ఆమోదించారు. ప్రస్తుతం ట్రస్టీగా ఉన్న కృష్ణమోహన్‌ను తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సమావేశంలో సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

**ఎవరైనా వచ్చి సరిచూసుకోవచ్చు: కృష్ణమోహన్**

భేటీ తర్వాత తాత్కాలిక ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్ మీడియాతో మాట్లాడారు. "రామమందిరానికి భారీ స్థాయిలో బంగారం, వెండి, ఇతరత్రా అత్యంత విలువైన ఆభరణాలు, వస్తుసామగ్రిని ఇచ్చిన దాతలు తామిచ్చిన విరాళాలు ఉన్నాయో లేదో సరిచూసుకునేందుకు అవకాశం కల్పిస్తాం. నగదుకాని 2,926 కానుకల సంబంధ రికార్డులు, డాక్యుమెంట్లను బహిరంగంచేస్తాం. ఎవరైనా వచ్చి వాటిని సరిచూసుకోవచ్చు. చోరీకి పాల్పడిన వారికి తగిన శిక్ష పడేలా చేస్తాం. చోరీ ఘటనతో ఆలయంపై ఆరోపణల మచ్చ పడింది. ఇలాంటివి పునరావృతంకాకుండా, మళ్లీ ప్రజల విశ్వాసం చూరగొనేలా ట్రస్ట్ సభ్యులంతా ఎంతో పారదర్శకంగా పనిచేస్తారు. ఆలయాన్ని మరింత సమర్థవంతంగా, ఆదర్శప్రాయంగా నిర్వహించేందుకు, నిపుణుల నుంచి సలహాలు తీసుకోబోతున్నాం"అని తాత్కాలిక ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్ అన్నారు. శతాబ్దాలపోరాట ఫలితంగా సాకారమైన ఆలయంలో కొంతకాలంగా హుండీల నుంచి విరాళాలు చోరీ అవుతున్నాయన్న విషయం తెలియగానే ట్రస్ట్ సభ్యులు, భక్తులు ఎంతో కలతచెందారని, ఇది నిజంగా చాలా ఇబ్బందికర పరిస్థితి అని ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌దేవ్ గిరి వ్యాఖ్యానించారు. ఈనెల 22వ తేదీన ట్రస్ట్ మరోసారి సమావేశంకానుంది. సోమవారంనాటి భేటీలో ట్రస్ట్ చైర్మన్ నృత్యగోపాల్ దాస్‌సహా ఏడుగురు శాశ్వత సభ్యులు హాజరయ్యారు. సాయంత్రం ఆరున్నరదాకా భేటీ కొనసాగింది.

వాయిస్ టుడే
మంగళవారం, జూలై 7, 2026

# గాంధీభవన్‌లో కాంగ్రెస్ 'సత్యాగ్రహ దీక్ష' - పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్







నాచారం (వాయిస్ టుడే):ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎలక్షన్ కమిషన్ తిరస్కరించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం గాంధీభవన్‌లో భారీ ఎత్తున 'సత్యాగ్రహ దీక్ష' చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఏకపక్ష వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ దీపక్ జాన్, సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ ఆదం సంతోష్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ మెంబర్ గండికోట కుమార్ ఈ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాల అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని ప్రజాస్వామ్య విలువులకు విఘాతం కలిగిస్తూ నామినేషన్లను తిరస్కరించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ తీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను శాంతియుత మార్గంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# న్యాయవాదుల కృషి అభినందనీయం

## సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్

**హుజూర్ నగర్, జూన్, 20 (వాయిస్ టుడే ప్రతినిధి)**

లోక్ అదాలత్ విజయవంతానికి స్థానిక న్యాయవాదులు చేసిన కృషి, కేసుల రాజీకి వారిచ్చిన సహకారం అభినందనీయమని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యామసుందర్ కొనియాడారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఆయన కక్షిదారులు, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబ వివాద కేసు పరిష్కారమైనట్లయితే ఆ కుటుంబ జీవనశైలి మారడమే కాకుండా దానికి అనుసంధానంగా ఉన్న మరొక 4-5 కేసులు రాజీ అవుతాయని కాబట్టి కుటుంబ వివాదాల కేసులను రాజీ చేసుకునే విధంగా భార్యాభర్తలను ఒప్పించాలని న్యాయవాదులకు ఆయన సూచించారు. అలాగే బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల విషయంలో బ్యాంకు అధికారులు వాయిదా పద్ధతులలో చెల్లించటానికి అనుమతించాలని కోరారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల రాజీకి న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో 90 క్రిమినల్ కేసులు 05 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. కక్షిదారులు వివిధ కేసులలో తమ నేరాలను అంగీకరించడంతో 13,88,050రూపాయలను జరిమానాగా న్యాయమూర్తులు విధించగా కక్షిదారులు అట్టి పైకాన్ని న్యాయస్థానాలకు చెల్లించారు. బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల రూపంలో 18,09,400 రూపాయిలను కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నారపరాజు శ్రీనివాసరావు, రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మీసాల అంజయ్య, నాగేష్ రాథోడ్, షమీన, చనగాని మహేష్, బుడిగె నరేష్, శ్రీను నాయక్, పాలేటి శ్రీనివాసరావు, రామ లక్ష్మారెడ్డి, గొట్టే ప్రశాంత్, కుక్కడపు సైదులు, దాసరి మోహన్, ఆసోజు రామారావు, ఏజిపి సురేష్ కుమార్, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.





# రాజీవ్ గాంధీ నగర్‌లో బొడ్రాయి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్.

రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో బొడ్రాయి శంకుస్థాపన మరియు బోనాల కార్యక్రమం లో ప్రత్యేక పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, సంప్రదాయబద్ధంగా టెంకాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సిహెచ్ ఆనంద్ బస్తి అధ్యక్షుడు.. మరియు భవాని శంకర్.చెన్నాయా.. మూర్తి. లక్ష్మయ్య.. మాసయ్య.. రాయుడు..బస్తి వాసులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ కు భారీ స్పందన

## హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు

హుజూర్ నగర్, జూన్,20, (వాయిస్ టుడే ప్రతినిధి)

లోక్ అదాలత్ కు ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని సిఐ చరమంద రాజు అన్నారు. పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ. హుజూర్ నగర్ పోలీస్ సర్కిల్ పరిధిలో ని ఐదు మండలాల పరిధిలో పెండింగ్ లో ఉన్న 280 ఐపీసీ కేసులు, 193 ఈ పెట్టి కేసులు, 150 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ప్రజలు చిన్నచిన్న కేసులకు పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం ద్వారా సమయం ధనం ఆదా చేసుకోవచ్చు అని అన్నారు. సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్ స్టేషన్లో నుంచి భారీగా ప్రజల వచ్చి వారి కేసులను పరిష్కరించుకున్నారని తెలిపారు. ఇంతటి భారీ స్పందనకు కృషి చేసిన సర్కిల్ పరిధిలోని, ఎస్ఐ లను సిబ్బందిని అభినందించారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాల ద్వారా ప్రజలకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని తెలిపారు.

## మా..బిఆర్ఎస్ నాయకులనీ

# టార్గెట్ చేస్తున్నారు..!

- రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అనవసరపు ఆరోపణలు.
- అధికారం శాశ్వతం కాదు. ప్రతికారం తప్పకుండా తీర్చుకుంటాం.
- సామాన్యులు తమ ప్లాట్లో నిర్మాణం చేస్తే రాజకీయం ఎంటి...?
- నిరాదరమైన ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి.
- బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

వాయిస్ టుడే న్యూస్, జూన్ 20 బోడుప్పల్ : నిరుపేద కుటుంబంలో పుట్టి రెక్కలు ముక్కలు చేసుకోని మా కుటుంబ సభ్యుల మద్దతుతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల సర్వేనం. 5 ఢ 143. ప్లాట్ నం.125.లో నేను పర్మల వెంకటేష్ నేను నా సొంత ప్లాట్లో అన్ని అనుమతులతో పూర్తిగా 100ఫిట్ల రోడ్డు సెట్ బ్యాక్ తీసుకోని నా ప్లాట్ లో ప్రహరీ గోడ నిర్మాణంచేస్తుంటే కొందరు కావాలని ఈ విషయాన్ని రాజకీయం చేస్తు రాజకీయ పార్టీలను ఇన్వాల్ చేస్తున్నారు. నేను ఈ ప్లాట్ కొనకుముందు మూడు లింకు డాక్మెంట్స్ ఉన్నయి కొందరు కావాలని ఈ ప్లాట్ కాదని కావలని తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ శుక్రవారం నాడు కొంతమంది విలేకరులు వాస్తవాలు తెలుకోకుండ ఎటువంటి ఆధారాలు లేకుండా మా ప్లాట్ గురించి తప్పుడు వార్తలు రాసి రాజకీయ పార్టీలకు ఇన్వాల్ చేయడం చాలా బాధాకరం అని తనను తన కుటుంబాన్ని అప్రతిష్టకు గురి చేస్తు తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు మాట్లాడుతూ, చెంగిచెర్లలో బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదురుకోలేక కొందరు వ్యక్తులు నిరాదరామైన ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. కొంతమంది పార్టీలను అడుపెట్టుకొని వ్యాపారం చేస్తున్న వ్యక్తులను వదిలి చెంగిచెర్లలో ఎక్కడ ఎ కాలనీలో చూసిన మంచి నీటి సమస్య రోడ్స్, డ్రైనేజి, వంటి ప్రజా సమస్యలపై విలేఖరులు దృష్టి ఉంచాలని చెంగిచెర్లలో బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదురుకోలేక ఇలాంటి చీఫ్ రాజకీయాలు చేస్తే రానున్న రోజుల్లో చెంగిచెర్లలో బిఆర్ఎస్ పార్టీ అంటే చూపిస్తాం అని హెచ్చరించారు.




# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్, జూన్, 20 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్ర భారీ నీటిపారుదల ,పౌర సరఫరాల ,శాఖామాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శనివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నారపరాజు శ్రీనివాసరావు, రమణారెడ్డి, జక్కుల వీరయ్య, కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, లతీఫ్, మీసాల అంజయ్య, షమీనా, రామలక్ష్మారెడ్డి, నరేష్, మహేష్, ఏజిపి సురేష్ కుమార్, నాగరాజు నాయక్, పిడమర్తి చంద్రయ్య, ఆసోజు రామారావు తదితరులు. పాల్గొన్నారు

# బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో నిర్వహించిన ఎస్ సి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్ జూన్ 20(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో నిర్వహించిన ఎస్ సి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, జనార్ధన్ రావు, శంకర్రావు, కిరణ్, భాష, విక్రం తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి జర్నలిస్టు సంఘాల వినతి.

నల్గొండ జూన్ 20(వాయిస్ టుడే ) అసలు జర్నలిస్టులను నకిలీ జర్నలిస్టులుగా చిత్రీకరించే ప్రయత్నాలపై జర్నలిస్టుల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలపై కథనాలు రాసే విలేకరులను లక్ష్యంగా చేసుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు జనం సాక్షి దినపత్రిక నల్లగొండ బ్యూరో ప్రతినిధి ఓడపల్లి మధుపై నిరాధార ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ జర్నలిస్టుల విశ్వసనీయతను దెబ్బతీసే కుట్రలను సహించబోమని హెచ్చరించిన జర్నలిస్టులు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ శివరాం రెడ్డి కి వినతిపత్రం అందజేశారు మీడియా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయుల భద్రతకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి జర్నలిస్టులపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆందోళనకరమన్న సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు పాత్రికేయుల మనోధైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు సానుకూలంగా స్పందించిన డీఎస్పీ శివరాం రెడ్డి వెంటనే అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని వన్‌టౌన్ సీఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు కు ఆదేశాలు... ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు.. గుండగోని జయశంకర్, గాదె రమేష్, మల్లికార్జున్ యాదవ్, యాదగిరి, సలీం, అల్లి మల్లికార్జున్, దండంపల్లి రవి, వెంకట మధు, కుషాల్, శంకర్, హరి, సుధాకర్, ఎండీ కలీమ్ ఖాన్, నవీన్, సైదులు, శివ, సూర్య, సాగర్ తదితరులు హాజరయ్యారు

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.....

నాగారం, జూన్ 20:-(వాయిస్ టుడే) నాగారం డివిజన్ పరిధిలోని శిల్ప నగర్ కి చెందినటువంటి బాలరాజు గౌడ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ 2 లక్షల రూపాయలను నాగారం మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ కౌకుట్ల చంద్ర రెడ్డి శనివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీల అమలే మా లక్ష్యం: ఎమ్మెల్యే నాయిని

## అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం..

## కాళేశ్వరం, భూ వేలం అంశాలపై ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే సవాల్

## రూ.70 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



హనుమకొండ, జూలై 6(వాయిస్ టుడే): నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎలాంటి రాజీ ఉండదని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ దత్తక్షేత్రం, కాపువాడ ప్రాంతాల్లో సుమారు రూ.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పలు అంశాలపై మాట్లాడారు. అత్యవసర అవసరాలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు చెప్పారు. ఒకే ప్రాంతంలో రెండుసార్లు పనులు జరిగి ప్రభుత్వ ధనం వృథా కాకుండా శాస్త్రీయ ప్రణాళికతో పనులు చేపడుతున్నామని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రభావం లేని ప్రాంతాల్లో ముందుగా రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నామని, అవసరాలను బట్టి పనులను ఏ, బీ కేటగిరీలుగా విభజించి అమలు చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ కాళేశ్వరం పర్యటనపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రూ.30 వేల కోట్లలో పూర్తయ్యే ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో లక్ష కోట్లకు పైగా ఖర్చు చేశారని ఆరోపించారు. నిర్మించిన ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు దెబ్బతిన్నప్పటికీ ఇప్పుడు కాళేశ్వరం సందర్శించి విమర్శలు చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. ముందుగా తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా వరంగల్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వరదల సమయంలో ప్రజలను ఆదుకోవడంలో దీ=ూ పూర్తి స్థాయిలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు తక్షణమే ఒక్కొక్కరికి రూ.15 వేల ఆర్థిక సాయం, ఆరు కిలోల రేషన్ అందించిందని గుర్తు చేశారు. ప్రజల కష్టకాలంలో అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత మూడేళ్లలో ప్రతి డివిజన్‌కు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు ఒక్కో డివిజన్‌కు పరిమిత నిధులే కేటాయించగా, ప్రస్తుతం ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలు ఉన్నప్పుడే ప్రజల్లోకి వచ్చే రాజకీయాలు తమవి కావని, గెలిచిన మరుసటి రోజు నుంచే ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. హనుమకొండలో ఇటీవల జరిగిన భూ వేలంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఎమ్మెల్యే ఖండించారు. మార్కెట్ విలువ కంటే తక్కువ ధరకే భూములు విక్రయించారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నిజంగా అంత తక్కువ ధరకే భూమి దొరుకుతుందని భావిస్తే వేలంలో పాల్గొని కొనుగోలు చేయాలని ప్రతిపక్ష నాయకులకు సవాల్ విసిరారు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా పూర్తి పారదర్శకంగా వేలం నిర్వహించామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూముల కేటాయింపులు, ఆక్రమణలు, అవినీతిపై సమాధానం చెప్పాల్సిన వారు ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హనుమకొండ బస్‌స్టాండ్, స్టేడియం వంటి కీలక అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సమకూర్చేందుకే భూముల వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు. తాను వ్యక్తిగత విమర్శల రాజకీయాలు చేయనని, అభివృద్ధే తన రాజకీయ సిద్ధాంతమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత పదేళ్లలో రాని స్థాయిలో గత మూడేళ్లలో వరంగల్‌కు అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. అభివృద్ధి అంశంపై ఎవరైనా చర్చకు వస్తే ప్రజల సమక్షంలో వాస్తవాలను వివరించడానికి సిద్ధంగా ఉన్నానని, వరంగల్ జిల్లాకు గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో బహిరంగంగా చర్చిద్దామని ప్రతిపక్ష నేతలకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అధికారులు,స్థానిక కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్



వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 06 : వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా ఇటీవలే నియమితులైన మీసాల ప్రకాష్ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను హైదరాబాదులోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ నూతన గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్ అభినందనలు తెలియజేస్తూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు

# ప్రత్యేక తెలంగాణ కోసం గళమెత్తిన నాయకుడు ప్రణయన్న

## ప్రణయ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నాం

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## ఘనంగా మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు



హనుమకొండ, జూలై 6(వాయిస్ టుడే): తెలంగాణ యోధుడు, మాజీమంత్రివర్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి మరియు వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లాలో పలుచోట్ల ఆయన అభిమానులు, కుటుంబసభ్యులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలల్లో పాల్గొన్నశదాస్యం ప్రణయ్ భాస్కర్ సోదరుడు ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడూతూ ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వడ్డేపల్లి, హనుమకొండలోని కుమార్‌పల్లి మార్కెట్, పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఉన్న లెప్రస్ కాలనీ, ఫాతిమానగర్ దగ్గర ఉన్న హౌస్ ఆఫ్ జాయ్, వడ్డేపల్లి చౌరస్తాలోని ప్రణయ్ మార్గ్, వడ్డేపల్లిలోని ప్రణయ్ పార్కు, జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పండ్లు, ఆహార పదార్థాలు అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల పక్షాన పోరాడిన నేత ప్రణయన్న అని కొనియాడారు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ వాణి ని వినిపించిన తెలంగాణ బిడ్డ, ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రణయ్ భాస్కర్‌ను గుర్తు చేశారు. తెలంగాణపై ఆంక్షలు, నిర్బంధాలు కొనసాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలుగెత్తిన నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడు ప్రణయ్ అన్న అని అన్నారు. మలిదశ ఉద్యమాన్నివిజయతీరాలకు చేర్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ప్రణయ్ అన్న సేవలను కొనియాడారని గుర్తు చేశారు. ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, వారు చూపిన బాటలోనే నడుస్తూ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో రాజీనామాకు సైతం వెనకాడకుండా పోరాటం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలకు రుణపడి, ఉమ్మడి జిల్లా వరంగల్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ తెలియజేశారు.

# శ్రీకాళహస్తిలో స్వర్ణముఖి నది ప్రక్షాళనకు శ్రీకారం.



**శ్రీకాళహస్తి,(వాయిస్ టుడే)జూలై 06,**

శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది ప్రక్షాళన పవిత్రతను కాపాడటమే లక్ష్యం శ్రీకాళహస్తి క్షేత్రానికి జీవనాడి అయిన స్వర్ణముఖి నదిని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన ధ్యేయం.నది పవిత్రతను కాపాడటానికి అందరి సహకారం అవసరం.కోలా ఆనంద్ కుమార్ బిజెపి భక్తుల సౌకర్యార్థం ప్రక్షాళన పుణ్యతీర్థమైన స్వర్ణముఖిలో భక్తులు స్నానాలు ఆచరించేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఈ ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కోలా విశాలాక్షి ఈవో ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు స్వర్ణముఖి శుద్ధి మనందరి బాధ్యత శ్రీకాళహస్తిలో స్వర్ణముఖి నదిని ప్రక్షాళన చేసేందుకు బిజెపి నాయకులు కోలా ఆనంద్ కుమార్ మరియు ఈవో ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు కోలా విశాలాక్షి తదుపరులు నడుం బిగించారు. పవిత్ర స్వర్ణముఖిని స్వచ్ఛంగా ఉంచుదాం స్వచ్ఛ శ్రీకాళహస్తి సుందర స్వర్ణముఖి నదిని కాపాడుకుందాం. క్షేత్ర వైభవాన్ని పెంచుకుందాం. స్వర్ణముఖి నది ప్రక్షాళనలో భాగస్వాములవుతున్న కోలా ఆనంద్ కుమార్ మరియు కోలా విశాలాక్షి గారల చొరవ శ్రీకాళహస్తి ఆలయము రాష్ట్ర దేవాలయాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలిచిన శ్రీకాళహస్తి దేవస్థానం ఇక్కడ ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది కీ చాలా ప్రత్యేకత ఉంది ఋషుల సైతం పూర్వం ఈ నదిలో స్నానం ఆచరించి స్వామివారి దర్శనానికి వచ్చేవారు అని ప్రతీది కాలక్రమేనా ఈ నది ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా చాలా దుర్భర స్థితికి చేరువైంది శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు సలహాలతో ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కోలా విశాలాక్షి చొరవతో స్వర్ణముఖి నది ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు ఈ బృహత్కరమైన కార్యక్రమాన్ని దేవస్థానం ఈవో మరియు చైర్మన్, దేవస్థాన పారిశుధ్య కార్మికులు అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు దేవస్థానం మున్సిపల్ సిబ్బంది కాకుండా శ్రీకాళహస్తి లో పుట్టిన ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని స్వర్ణముఖి నదిని నది యొక్క చరిత్రను కాపాడటం మనందరి బాధ్యత అని ఆలయ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ కోలా విశాలాక్షి ఆధ్వర్యంలో స్వర్ణముఖి నది ప్రక్షాళన కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైంది.

# జహీరాబాద్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి.పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డి

## మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్

**వాయిస్ టుడే ఝరాసంగం జూలై 06**

జహీరాబాద్ పట్టణంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి, భారతరత్న బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్ధం ఉజ్వల్ రెడ్డి,మాజీ టీజీఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం, పేదల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కేంద్ర మంత్రిగా దేశాభివృద్ధికి విశేషంగా కృషి చేసి ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.'ప్రతి మనిషికి సమాన హక్కులు ఉండాలి' అనే బాబు జగ్జీవన్ రామ్ సిద్ధాంతం నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి,మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యునూస్,వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి,కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,జాఫర్,జమిలాలోద్దిన్,రంగా అరుణ్,అతిక్,జహీంగిర్,అక్రం,నిజాం,సీనియర్ నాయకులు గుండా రెడ్డి,బి.గోపాల్,అశ్విన్ పాటిల్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు..

## వచ్చే వారంలోగా పెండింగ్ అర్జీలను పరిష్కరించాలి

## సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి..

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ, జూలై 6 (వాయిస్ టుడే): ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతి అర్జీని ఓర్పుగా ఆలకించిన కలెక్టర్ వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో గత సోమవారం వరకు నమోదై ఉన్న పెండింగ్ అర్జీలను శాఖల వారీగా సమీక్షించిన కలెక్టర్, వచ్చే సోమవారం నాటికి అన్ని అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక అధికారులుగా నియమితులైన జిల్లా అధికారులు తమకు కేటాయించిన గురుకుల విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో దోమల నివారణ కోసం తలుపులు, కిటికీలకు మెష్ ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, పారుదల వ్యవస్థ, వసతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లాలో మరింత విస్తృతంగా నిర్వహించాలని, రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వ నమోదుతో హనుమకొండ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్, సంక్షేమం, వైద్య ఆరోగ్యం, మత్స్యశాఖ, గురుకులాలు, విద్య, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 263 అర్జీలు అందాయి. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో మండల తహసీల్దార్లకు కూడా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి శేషాద్రి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి హనీఫ్ కు ఘన నివాళులుల

## రోడ్డు ప్రమాదంలో హనీఫ్ దుర్మరణం బాధాకరం..

## పెరికవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడవ వర్ధంతి

హనుమకొండ, జూలై6 (వాయిస్ టుడే): నగరంలోని అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో గల పెరిక వాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేట్ పూర్వ విద్యార్థి ఎండి హనీఫ్ కు ఘన నివాళులు అర్పించారు. హనీఫ్ స్మారకార్థం మూడవ వర్ధంతిని పురస్కరించుకొని అతడి తల్లిదండ్రులు హసేన్, సమీనా, సోదరులు హరుణ్, హర్ష, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు కలిసి పాఠశాలలో సోమవారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు టిఫిన్ కు సంబంధించిన గ్లాస్, బౌల్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, అరటి పండ్లు, ఆహార పదార్థాలను అందించారు. అంతకు ముందు హనీఫ్ కు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాస్ రెడ్డి, పెద్దలు చాంద్ పాషా, ఉపాధ్యాయులు పేరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో హనీఫ్ దుర్మరణం చెందడం బాధాకరమన్నారు. ప్రతి ఏడాది హనీఫ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రైల్వే గేట్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆ విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. కల్పన, వై. వెంకటేశ్వర్ రెడ్డి, ఏ. రవి, సృజన, పెద్దలు అంకుష్, ఆరిఫ్, జాకీర్, ఇబ్రహీం, పూర్వ విద్యార్థులు బాలాజీ, సౌమ్య, అఖిల, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

కరీంనగర్,జూలై 06(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటి పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలోని సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ,ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర,ఇస్కాన్ వంటి సంస్థలకు అప్పగించడం వల్ల విద్యార్థులకు నాసిరకం భోజనం అందుతున్న పరిస్థితి ఉందని,ఆ కాంట్రాక్టులను రద్దు చేసి గతంలో మాదిరిగా మహిళా సంఘాలకే బాధ్యతలు అప్పగించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు,ఎంఈఓ, డీఈఓ,లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టి,ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు.చట్టం అమలు లేకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాలల్లోనే పుస్తకాలు,నోట్‌బుక్స్, యూనిఫాంలు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నాయని,ఈ విధానాన్ని ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,అలాగే ప్రభుత్వం తీసుకొచ్చిన



జీవో నంబర్ 7, 8, 9లను రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు దానిని అమలు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.వెంటనే ఆ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంజన, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్,ఇసాక్, సహాయ కార్యదర్శి బోగేష్,గట్టు ఆకాష్,జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్,రోహిత్ సందేశ్ నరేష్ నాయకులు సాయి మనోజ్,సింగ్, మహేశ్వర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ



కరీంనగర్,జూలై 06(వాయిస్ టుడే): మున్సిపల్ కార్పొరేషన్ 14 వ డివిజన్ పరిధిలోని చింతకుంటలో నివాసం ఉంటున్న పెరుమండ్ల ప్రవీణ్,అల్లపు అనిల్,చిలువేరి వినోద్ కుమార్ ,దుబ్బుల రజనీకాంత్ ( మరణ అనంతరం) ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ తో కలిసి 14వ డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గడ్డి ప్రదీప్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందుల పాలై బాధ పడుతున్న వారి కుటుంబాలను ప్రభుత్వపరంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారని, ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా నష్టపోకుండా ఉండడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.వీరికి రావడానికి కృషి చేసిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిజేసారు

# జమ్మికుంట లో ఘనంగా వనమహోస్తవం కార్యక్రమం

### సమ్మక్క గద్దెల పరిసర ప్రాంతంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్





జమ్మికుంట జూలై 6 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ పరిధిలో వనమహోత్సవంలో భాగంగా కేశవాపురం సమ్మక్క గద్దెల పరివాహక ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యం లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోనీ సమ్మక్క గద్దెల పరివాహక ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగిందని తెలుపుతూ ఇక్కడున్నటువంటి విశాల ప్రదేశంలో ఎక్కువగా అల్లనేరేడు, జామ వంటి పండ్ల మొక్కలు నాటడం ద్వారా మూగజీవాలకు ఆహారం అందించినవాళ్ళం అవుతామని, ఇలా పండ్ల మొక్కలు నాటడం ద్వారా కోతులు కూడా మానవ నివాస ప్రాంతాల్లోకి రాకుండా ఉంటాయని అలాగే దుబ్బ మల్లన్న దేవాలయం దగ్గర మరియు ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్న మొక్కలు నాటడం జరిగిందని తెలుపుతూ, ప్రతి పౌరుడు, ప్రతి మహిళ అందరు కూడా వారి నివాసం ఉంటున్నటువంటి గృహాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలి అన్నారు. తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, అర్పి స్వరూప, అంగన్వాడీ టీచర్ శివ భారతి, ఆశ వర్కర్ స్వప్న మరియు రమేష్, సతీష్, సురేష్, అంజి, కమలాకర్, అజయ్, సాయికిరణ్, నందు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు ఇసుకను జమ్మికుంట ప్రజలకే అందించాలీ

**- బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొలకాని రాజు**




జమ్మికుంట జూలై 6 (వాయిస్ టుడే): జమ్మికుంట కి తలమానికంగా ఉన్నటువంటి మానేరు ఇసుకను స్థానిక ప్రజలకు మరియు ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి ఇళ్ళకు సులభంగా, తక్కువ ధరకు అందించాలని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, టంగుటూరి రాజ్ కుమార్ లు మాట్లాడుతూ ఇసుక కొరతను సృష్టించి స్థానిక ఎమ్మెల్యే, మరియు కాంగ్రెస్ ప్రభుత్వం మానేరు నుంచి హైదరాబాద్ తో పాటు ఇతర పట్టణాలకు ఇసుకను అక్రమంగా లారీల్లో తరలించి కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని విమర్శించారు, ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ళకు ఇసుకను బ్లాక్ మార్కెట్లో 8000 వేల రూపాయల వరకు ఇస్తూ, పేద ప్రజల నుంచి దాదాపు ఐదు వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారని, ఒక ఇళ్లు నిర్మాణానికి ఇరువై ట్రిప్పులు ఇసుక అవసరమైతే ఐదు వేల చొప్పున దాదాపు లక్ష రూపాయలు కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో తీసుకుంటున్నారని ఎద్దేవా చేసారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని జమ్మికుంట ప్రజలకు గతంలో లాగా వెయ్యి రూపాయల లోపు ఇసుకను అందివ్వాలని డిమాండ్ చేశారు, లేనట్లయితే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇసుక మాఫియా పై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల మధ్య అమృత్ జయంతి వేడుకలు

**మక్తల్ జులై 06 వాయిస్ టుడే ప్రతినిధి**

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ తనయుడు స్వర్గీయ అమృత్ గౌడ్ జయంతి వేడుకలు విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు అమృత్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక స్థానిక బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆమృత్ గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులు మరియు ఇతర ప్రముఖు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరము విద్యార్థుల మధ్య కేక్ కటింగ్ చేసి 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు పి ధనలక్ష్మి నరసింహ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఏ మహిపాల్ రెడ్డి అనుగొండ మాజీ సర్పంచి కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు కే తాయప్ప నాయకులు జుట్ల శంకరు బండారి ఆనంద్ కె ఆంజనేయులు జే నరసింహ మామిళ్ల అమ్రేష్ ఉప్పరి రఘు సతీష్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ కాల్ రాములు అశోక్ కుమార్ రెడ్డి మాధ్వార్ రామకృష్ణ వేణుగోపాల్ గౌడ్ తాళంపల్లి సమీర్ ఆకాష్ దామోదర్ లే పల్లి శ్రీనివాసులు కొత్తపల్లి కృష్ణయ్య



మంతన్గోడు రవీందర్ గౌడ్ శివన్న గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగర్జున్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి.!

**డాక్టర్ ప్రకాష్ రావు నగర్ 10 వార్డు కాలనీ వాసుల ఆవేదన.**

**మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ కమిటీ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కు వినతి పత్రం అందజేత.**

**పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్.**

**వాయిస్ టుడే న్యూస్, జులై 06 బోడుప్పల్ :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ అన్నోజిగూడలో డాక్టర్ ప్రకాష్ రావు నగర్ 10 వార్డ్ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ





కమిటీ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. కాలనీవాసులు మాట్లాడుతూ, కాలనీకి డ్రైనేజీ వ్యవస్థ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్డు మీద ఏరులై పారుతున్నాయని వాటితో దోమలు తయారై పిల్లలు పెద్దలు రోగాల బారిన పడి రోజు నరకయాతన అనుభవిస్తున్నామని తెలిపారు. ఘట్కేసర్ సర్కిల్ డిసికి ఇప్పటికి మూడు సార్లు వినతి పత్రం అందజేసిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ ప్రకాష్ రావు నగర్ 10 వార్డ్ కాలనీలోని డ్రైనేజ్ సమస్యకు మరియు సీసీ రోడ్లకు కాలనీ అభివృద్ధికై సహకరిస్తానని తోటకూర వజ్రేష్ యాదవ్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఖాళీ సూర్యకాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సొల్లేటి రఘు, వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రావు, జాయింట్ సెక్రెటరీ తిరుమలయ్య, ట్రెజరర్ కార్తీక్, అడ్వైజర్స్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కాలనీ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టు దర్శనం ముగించుకుని వస్తుండగా విషాదం: రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**కోనరావుపేట, జూలై 06 (వాయిస్ టుడే):**



కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకుని తిరిగి స్వగ్రామానికి బయలుదేరిన ఇద్దరు మిత్రులకు ప్రమాదం ఎదురైంది. ఈ దుర్ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అప్పారావుపేట ఆర్ అండ్ బి (=ఒదీ) బ్రిడ్జి సమీపంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, బావుసాయిపేట గ్రామానికి చెందిన పోకల మధుకర్ (30), తన స్నేహితుడు యశోద అనిల్‌తో కలిసి టీవీఎస్ జూపిటర్ వాహనంపై ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి అతివేగంగా దూసుకొచ్చిన టవేరా వాహనం వారిని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు మధుకర్ వాహనంపై నుంచి ఎగిరిపడి, తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని తండ్రి పోకల భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొడిమ్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. టవేరా వాహన డ్రైవర్ జీకూరు తిరుపతిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదవాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

## మండేపల్లి లోని టీజీ టీడబ్ల్యూ యూ ఆర్జేసీ విద్యాలయం లో ఆకస్మిక తనిఖీ.



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 06 (వాయిస్ టుడే): విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలి. ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని టీజీ టీడబ్ల్యూ యూ ఆర్జేసీ విద్యాలయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాల నాణ్యత ను పరిశీలించారు. విద్యార్థులకు సిద్ధం చేసిన అన్నం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారి తో జిల్లా కలెక్టర్ కూర్చొని.. మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం కోడిగుడ్లు, పాలు, ఇతర పదార్థాలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ చూపి .. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థానాలకు ఎదగాలని పేర్కొన్నారు.

# ఇది అభివృద్ధి ప్రచారమా? లేక ప్రజలను మభ్యపెట్టడమా?

## 52 కోట్ల నిధులను 10 కోట్లకు కుదించి గొప్పలు చెప్పుకుంటారా?

## నిలదీసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య



**కొనరావుపేట, జూలై 6 (వాయిస్ టుడే):**
కొనరావుపేట మండలంలో హైలెవల్ వంతెనల నిర్మాణ నిధుల అంశం ఇప్పుడు రాజకీయంగా పెను సంచలనం రేపుతోంది. రోడ్లకు ఇచ్చే నిధులను వంతెనలకు ఇస్తున్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటూ ప్రజలను మభ్యపెడుతోందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఘాటుగా విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాలుగు హైలెవల్ వంతెనల నిర్మాణానికి జీఓ నెంబర్ 457 ద్వారా రూ. 52 కోట్ల నిధులను మంజూరు చేసి, టెండర్ ప్రక్రియను కూడా చేపట్టామని దేవయ్య గుర్తు చేశారు. ప్రభుత్వం మారిన తర్వాత ఆ నిధులు ఏమయ్యాయని, కేవలం 10 కోట్ల రూపాయలతో అంత పెద్ద వంతెనలను ఎలా పూర్తి చేస్తారని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా వంతెనలకు నిధులు మంజూరు చేశామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని దేవయ్య ఎద్దేవా చేశారు. మీరు మంజూరు చేసింది రోడ్లకా లేక వంతెనలకా అనేది స్పష్టం చేయాలని, ప్రజల కళ్లుగప్పే ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆపాలని హెచ్చరించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజలను మోసం చేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

రాయికల్ ఆవాయిస్ టుడే రి



రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు ఆయన అభిమానులు జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు అనంతరం కేకు కట్ చేసి ఒక్కొక్కరు తినిపించుకొని ఎమ్మెల్యే సేవలను గుర్తు చేసుకున్నారు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ లకు పండ్లు పంపిణీ చేశారు ఇట్టి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిత్యం శ్రమించే ప్రజా నాయకులు డాక్టర్ సంజయ్ కుమార్ అని అయన ఎందరికో వైద్య సేవలు అందించి ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా కూడా అవార్డు అందుకున్నారని ఆయన వైద్య సేవలు ఈ ప్రాంత ప్రజలతో నిత్యం అందుబాటులో అండగా ఉంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుక వెళ్తున్నారని అనేక విమర్శలను సైతం అభివృద్ధితో తిప్పి కొడుతున్న ఏకైక ప్రజ నాయకులు ఆయనే అన్నారు, కోల శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల శాసన సభ్యులుగా సంజయ్ కుమార్ చేసిన సేవలు జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళు_న్నారు, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, మరియు ఆసుపత్రి సాంకేతికరణ చేశారని వేలాది మందికి సొంత ఇంటి కల నెరవేర్చిన సంజయ్ కుమార్ ను ప్రజలు అభిమానిస్తున్నారని రెండుసార్లు ఎమ్మెల్యే కావడం ఆయన సేవలకు నిదర్శనమని అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డిమాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, బాపురపు నర్సయ్య, సర్పంచ్ లు మల్లేశం,బెజ్జంకి మోహన్, నాయకులు సాయిరాజ్, బానోత్ రమేష్, జక్కుల చంద్ర శేఖర్,సురేందర్ నాయక్,ప్రసాద్,సామల్ల వేణు, పుప్పోజి మహేందర్,ముక్కెర ప్రాసాద్, అల్లే పురుషోత్తం,అరవింద్,సంతోష్,శ్రీనివాస్ సంగెం రమేష్, రాజేశం,బొద్దుల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా

## 11 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ -రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డి



**వాయిస్ టుడే ఝరాసంగం జూలై06**
జహీరాబాద్,ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్‌రెడ్డి గారు అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలోని ఆయన నివాసంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు మాజీ టీజీఐడీసీ చైర్మన్ తన్వీర్‌తో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.సిద్ధం ఉజ్వల్‌రెడ్డి.మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల ఆరోగ్య సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేసి అనేక వ్యాధులకు ఉచిత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఈ పథకం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి,డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, జహిరాబాద్ మున్సిపల్ చైర్మన్ యునూస్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, జావిద్, జహంగీర్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, రాంచందర్, అశ్విన్ పాటిల్, సునీల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

**సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూలై-06 వాయిస్ టుడే**

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ నలభై వ వర్ధంతి సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో డా. బీఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డా. బీఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఆరెపల్లి రాహుల్, దళిత సంఘాల నాయకులు న్యాతరి ప్రభాకర్, ఆరెపల్లి ఇలారావు, న్యాతరి శ్రీనివాస్, సంఘం ఉపాధ్యక్షులు ఆరెపల్లి రాకేష్, ఎనగందుల నాంపల్లి, పల్లె శ్రీనివాస్, న్యాతరి దుర్గయ్య, ఆరెపల్లి రితీష్, న్యాతరి రమేష్, ఆరెపల్లి కిషోర్, వెంకటేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..



# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం జహిరాబాద్ మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్

**వాయిస్ టుడే ఝరాసంగం జూలై 06**



కోహిర్ మండలంలోని మనియార్పల్లి గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 10 లక్షల వెయ్యంతో మంజూరు అయినా సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు, గ్రామ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు కూడా ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని హర్షిస్తూ లిడా॥ఏ.చంద్రశేఖర్. కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు సువర్ణ-మల్లన్న పాటిల్. మునిసిపల్ ఛైర్మెన్ అశోక్ కుమార్ , పట్టణ అధ్యక్షులు ముజాఫ్ఫార్ హుస్సేన్.గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ ,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, కోహిర్ కౌన్సిలర్లు ఆమెద్ , శ్రీకాంత్ , మాజీ వైస్ ఎంపీపీ షాకిర్ అలీ ,కాంగ్రెస్ నాయకులు మోసిన్.,విష్ణు.జగదీష్.,సాయిలు ,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ధాన్యం అక్రమ దారి మళ్లింపు కేసు: నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరిని ఉపేక్షించం!

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూలై-06 వాయిస్ టుడే**

ప్రభుత్వానికి అందాల్సిన సీఎంఆర్ కస్టమ్ మిల్లింగ్ రైస్ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించిన కేసులో ఓ రైస్ మిల్లు నిర్వాహకుడిపై ప్రివెంటివ్ డిటెన్షన్ పీడీ యాక్ట్ అమలు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.కరీంనగర్ జిల్లా కట్టరాంపూర్‌కు చెందిన బండారి మారుతి నలభై మూడు సంవత్సరాలు, కాట్నపల్లి లోని సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్, సౌభాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్నర్‌గా ఉన్నాడు. ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించి ప్రజా పంపిణీ వ్యవస్థకు భంగం కలిగించినందుకు ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లైస్ ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, పంతొమ్మిది వందల ఎనభై కింద పీడీ యాక్ట్ అమలు చేశారు. పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్ కరీంనగర్ జిల్లా జైలుకు వెళ్లి జైలర్ సమక్షంలో నిందితుడికి పీడీ ఉత్తర్వులు అందజేశారు. అనంతరం అతడిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.పోలీసుల దర్యాప్తు ప్రకారం,రెండు వేల ఇరవై మూడు రెండు వేల ఇరవై నాలుగు, రబీ, ఖరీఫ్ సీజన్లలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థతో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్న నిందితుడు 11,213.040 మెట్రిక్ టన్నుల వరిని స్వీకరించాడు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన 7,624.867 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని అందజేయకుండా ఇతర రైస్ మిల్లులకు అక్రమంగా విక్రయించినట్లు గుర్తించారు. దీంతో ప్రభుత్వానికి ఇరవై ఏడు కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు అధికారులు నిర్ధారించారు.నిందితుడిపై రెండు వేల ఇరవై నాలుగు నుంచి రెండు వేల ఇరవై ఆరు మధ్య పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కేసులో బెయిల్‌పై విడుదలైన తర్వాత కూడా అదే తరహా నేరాలకు పాల్పడినట్లు గుర్తించిన పోలీసులు, ప్రస్తుతం మరో కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న అతడు విడుదలైతే మళ్లీ నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పీడీ యాక్ట్ అమలు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రభుత్వ ధాన్యం పేదల హక్కు అని, దానిని అక్రమంగా దారి మళ్లించి బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. అవసరమైతే పీడీ యాక్ట్‌తో పాటు చట్టంలోని కఠిన నిబంధనలను అమలు చేస్తామని హెచ్చరించారు. సీఎంఆర్ బియ్యం అక్రమ దారి మళ్లింపులో పాల్గొన్న ప్రతి వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం, విక్రయించడం లేదా అలాంటి నేరాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కేసులో పీడీ యాక్ట్ అమలుకు కృషి చేసిన పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు..



# ప్రభుత్వ అనుమతి లేకుండానే కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల!

## 8, 9, 10 తరగతుల సీజ్ చేసిన విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-06 వాయిస్ టుడే**



సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య యూపీఎస్ పాఠశాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ తరగతి గదులను మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య సీజ్ చేశారు. ఈ పాఠశాలకు నర్సరీ నుంచి ఏడవ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ అనుమతి ఉండగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎలాంటి అనుమతి లేకుండానే ఉన్నత తరగతులను నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ గుర్తించింది.ప్రభుత్వ అనుమతి లేకుండా ఉన్నత తరగతులను నిర్వహించడం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ సంబంధిత తరగతి గదులను సీజ్ చేసినట్లు ఎంఈవో రాజయ్య తెలిపారు. వెంటనే అనుమతి లేని ఎనిమిది తొమ్మిది, పదవ తరగతులను నిలిపివేసి, అవసరమైన ప్రభుత్వ అనుమతులు పొందిన తర్వాత మాత్రమే నిర్వహించాలని పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించారు.అలాగే సుల్తానాబాద్ మండలంలోని గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ అనుమతి లేని తరగతుల్లో చేర్పించకుండా, ప్రభుత్వ పాఠశాలలు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే చేర్పించాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా తరగతులను కొనసాగిస్తే, అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంబంధిత పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హెచ్చరించారు..

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
మంగళవారం, జూలై 7, 2026

# ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టాలి.. ప్రజల్లో విస్తృత అవగాహన అవసరం

## హెచ్ ఫాస్ట్ సీఐ రంజిత్ కుమార్ గౌడ్‌ను కలిసి కోరిన నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ బృందం.



నాచారం (వాయిస్ టుడే): ఆహార పదార్థాల్లో పెరుగుతున్న కల్తీని అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని హెచ్ఫాస్ట్ సీఐ రంజిత్ కుమార్ గౌడ్ ను నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ బృందం కలిసి కోరింది. జాతీయ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సోమ రామ్మోహన్, సౌత్ ఇంచార్జి రాధాకృష్ణ నేతృత్వంలోని ప్రతినిధి బృందం హైదరాబాద్ లోని హెచ్ఫాస్ట్ సీఐ రంజిత్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ అడల్టేషన్, ఆహార భద్రత, వినియోగదారుల హక్కులపై గ్రామాలు పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించే అంశంపై చర్చించారు. అనంతరం సీఐ రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కల్తీ ఆహార పదార్థాల వల్ల ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి జిల్లా, ప్రతి గ్రామంలో కల్తీ ఆహారాన్ని గుర్తించే పద్ధతులు, వినియోగదారుల చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చేపట్టే ప్రజా చైతన్య కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. జాతీయ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సోమ రామ్మోహన్, సౌత్ ఇన్చార్జి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఫుడ్ అడల్టేషన్ నిర్మూలనతో పాటు సురక్షిత ఆహార వినియోగంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవగాహన సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరంలోని కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు,గృహ తయారీ ఆహార ఉత్పత్తుల్లో నాసిరకం, నాణ్యతలేని పదార్థాలు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి స్కూల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో. సౌత్ ఇండియా చైర్మన్ డా. నరేష్ ఉన్నారు.

# ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డికి ప్రతిష్ఠాత్మక సీఆర్ఎస్ఐ సిల్వర్ మెడల్

## రసాయన శాస్త్ర పరిశోధనలో విశిష్ట సేవలకు అరుదైన గౌరవం



సికింద్రాబాద్, జులై 6 (వాయిస్ టుడే ప్రతినిధి): సీఎస్ఐఆర్--ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్ -- ఐఐసీటీ) డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డికి రసాయన శాస్త్ర పరిశోధనలో విశిష్ట సేవలకు గుర్తింపుగా కెమికల్ రీసెర్చ్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఆర్ఎస్ఐ) ప్రతిష్ఠాత్మక సీఆర్ఎస్ఐ సిల్వర్ మెడల్ ప్రదానం చేసింది. అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన సేంద్రీయ రసాయన శాస్త్రవేత్త అయిన డాక్టర్ శ్రీనివాస రెడ్డి సహజ ఉత్పత్తుల సంశ్లేషణ, ఔషధ రసాయన శాస్త్రం, ఔషధ ఆవిష్కరణల రంగాల్లో చేసిన పరిశోధనలు రసాయన శాస్త్ర అభివృద్ధికి విశేషంగా దోహదపడ్డాయి. ఆయన ఇప్పటివరకు 160కు పైగా పరిశోధనా పత్రాలు ప్రచురించడంతో పాటు అనేక పేటెంట్లు సాధించారు. పరిశ్రమలకు ఉపయోగపడే సాంకేతికతలను అభివృద్ధి చేసి, సీఎస్ఐఆర్ మిషన్ ప్రాజెక్టుల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. డాక్టర్ శ్రీనివాస రెడ్డి గతంలో శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారం, జె.సి. బోస్ నేషనల్ ఫెలోషిప్తో పాటు భారతదేశంలోని ప్రముఖ శాస్త్ర అకాడమీల ఫెలోషిప్‌లను అందుకున్నారు. రసాయన శాస్త్రంలో అత్యున్నత స్థాయి పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలు, శాస్త్రీయ విజ్ఞానానికి చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ కెమికల్ రీసెర్చ్ సొసైటీ ఆఫ్ ఇండియా ఈ సీఆర్ఎస్ఐ సిల్వర్ మెడల్ను ప్రదానం చేస్తుంది. దేశంలోని రసాయన శాస్త్రవేత్తలకు ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గుర్తింపుగా పరిగణించబడుతుంది. ఈ సందర్భంగా సీఎస్ఐఆర్ -- ఐఐసీటీ శాస్త్రవేత్తలు, సిబ్బంది డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, రసాయన శాస్త్రం, సాంకేతిక రంగాల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ లోని సీఎస్ఐఆర్ -- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్ -- ఐఐసీటీ) దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. సేంద్రీయ సంశ్లేషణ, ఉత్ప్రేరకాలు, ఔషధాలు, వ్యవసాయ రసాయనాలు, ఫైన్ కెమికల్స్, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, బయోటెక్నాలజీ, పర్యావరణ సాంకేతికతలు, ప్రాసెస్ ఇంజినీరింగ్ తదితర రంగాల్లో ఈ సంస్థ విశిష్ట పరిశోధనలు నిర్వహిస్తూ, శాస్త్రీయ ఆవిష్కరణలను పరిశ్రమలకు ఉపయోగపడే సాంకేతికతలు గా మలచడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# జాతీయ సమగ్రత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ..



సికింద్రాబాద్, జూలై 6 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని, ఆయన చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని రాంనగర్‌లో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదు" అనే డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ నినాదం దేశ ఐక్యతకు మార్గదర్శకంగా నిలిచిందని దత్తాత్రేయ అన్నారు. భారతీయ జనసంఘ్ రూపంలో ఆయన నాటిన చిన్న విత్తనం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ అనే మహావృక్షంగా ఎదిగిందని పేర్కొన్నారు. దేశభక్తి, జాతీయత, సేవాభావం అనే ఆయన ఆదర్శాలను కోట్లాది కార్యకర్తలు కొనసాగిస్తున్నారని చెప్పారు. 2019లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ను రద్దు చేయడం ద్వారా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలను సాకారం చేసిందని అభివర్ణించారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన పోరాటానికి అదే నిజమైన నివాళి అని అన్నారు. ప్రస్తుత తరం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితం, దేశభక్తి, త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయి కృష్ణ యాదవ్, ఎంసీ మోహన్, కుండిన్య ప్రసాద్, శోభా ఠాకూర్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బోలక్ పూర్ లో స్క్రాప్ దుకాణాలు తొలగించాలి

## పలువురు బిజెపి నాయకులు..

## జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ధర్నా..

సికింద్రాబాద్, జూలై 6 (వాయిస్ టుడే ప్రతినిధి): బోలక్పూర్ ప్రాంతం లో భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టాను రీతిలో అక్రమంగా స్క్రాప్ దుకాణాలు వెలిశాయని, వాటి వల్ల ఇటీవలి కాలంలో అనేకమార్లు అగ్ని ప్రమాదాలు సంబంవించి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, ప్రభుత్వం అధికారులు స్పందించి తక్షణమే భోలక్పూర్ ప్రాంతంలోని అక్రమ స్క్రాప్ దుకాణాలను తొలగించాలని పలువురు బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దోమలగూడ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, నివాస ప్రాంతాల్లో నిర్వహిస్తున్న స్క్రాప్ దుకాణాల వల్ల స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల భద్రతతో పాటు పరిశుభ్రతకు కూడా విఘాతం కలుగుతోందని ఆరోపించారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని అక్రమ స్క్రాప్ దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, ముషీరాబాద్ మాజీ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, వెంకటేష్, రామ్ రెడ్డి, మోహన్, కృష్ణ, నరసింహా, చింటూ, కనకేష్, బబ్లు,గడ్డం నవీన్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి

జూబ్లీహిల్స్ 6 జులై (వాయిస్ టుడే ) : రహేమత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్‌లో భారత మాజీ ఉప ప్రధాని, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రహేమత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ లీడర్ భవాని శంకర్...రహేమత్ నగర్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఏ. రవిశంకర్... రహేమత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు జి. నాగరాజ్. కార్మిక నగర్ మహిళా అధ్యక్షురాలు పూస అండలమ్మ. నందు నాయక్.శాంతా కుమార్. రమేష్ ...పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

# బోనాల ఉత్సవ ఖర్చులకు దరఖాస్తులు చేసుకోవాలి

సికింద్రాబాద్, జూలై 6 (వాయిస్ టుడే ప్రతినిధి): ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అమ్మ వారి ఆలయాల బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి అందించే ఆర్థిక సాయానికి గాంధీనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని బీఆర్ఎస్ మీడియా ఇన్ చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలోని దేవాలయ కమిటీ సభ్యులు ఈ నెల 25 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆలయ లెటర్హెడ్, ఆర్థిక సహాయం వినతిపత్రం, ఆలయ పొటోలు, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్, పాత చెక్ జిరాక్స్ తదితర పత్రాలను సమర్పించాలని, వివరాలకు సెల్ నెంబర్ 93922 22117కు సంప్రదించాలని సూచించారు.



# సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం

## అధునాతన చికిత్సలో ఫ్లూయిడ్ మెకానిక్స్

## గీతంలో నిర్వహించిన నైపుణ్యోపన్యాసంలో విశదీకరించిన ఎన్ఐటీ ప్రొఫెసర్ ధర్మేంద్ర త్రిపాఠి

**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు**

బయో మెడికల్ పరిశోధనలో మెకానికల్ ఇంజనీరింగ్ కీలక భూమిక పోషిస్తోందని, అలాగే అధునాతన చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడానికి ఫ్లూయిడ్ మెకానిక్స్ ఇతోధికంగా దోహదపడుతోందని ఎన్ఐటీ–ఉత్తరాఖండ్ ప్రొఫెసర్ ధర్మంద్ర త్రిపాఠి అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'జీవ వ్యవస్థలలో ద్రవ గతిశీలత విశ్లేషణ' అనే అంశంపై సోమవారం ఆయన నైపుణ్యోపన్యాసం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. తన ఉపన్యాసంలో ప్రొఫెసర్ త్రిపాఠి ద్రవ యంత్రశాస్త్రం, జీవ వ్యవస్థలలో దాని వినియోగంపై సమగ్రమైన అవలోకనాన్ని అందించారు. ద్రవ యంత్రశాస్త్రం యొక్క ప్రాథమిక అంశాలైన ద్రవ స్థిరస్థితి, గతిశాస్త్రం, లామినార్, టర్బులెంట్ ప్రవాహాలు, అంతర్గత ప్రవాహాలు, బహుళ దశల ప్రవాహాలు, స్థిరత్వ సమస్యలు, ద్రవ గతిశాస్త్రంలో ఉపయోగించే సంఖ్యాత్మక, గణన పద్ధతులను ఆయన వివరించారు. ఈ సమావేశంలో ద్రవాలు, ప్రవాహాల వర్గీకరణ, నాన్–న్యూటోనియన్ ద్రవాలు, రియోలాజికల్ ద్రవ నమూనాలు, నానోఫ్లూయిడ్స్, హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్, పరిమాణ విశ్లేషణ, ద్రవ్యరాశి, ద్రవ్యవేగం, శక్తి యొక్క ప్రాథమిక నిత్యత్వ నియమాల గురించి కూడా ఆయన చర్చించారు. జీవ వ్యవస్థలలోని సంక్లిష్ట శారీరక ప్రవాహాలను నమూనా చేయడానికి ఈ భావనలను ఎలా వినియోగిస్తారో ఆయన విశదీకరించారు. ప్రసరణ, శ్వాసకోశ, జీర్ణ, మూత్ర, పునరుత్పత్తి వ్యవస్థల పనితీరును అర్థం చేసుకోవడంలో ద్రవ గతిశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ త్రిపాఠి వివరించారు. కణిత ప్రేరిత అవరోధాల సమక్షంలో శారీరక ప్రవాహాలను విశ్లేషించడానికి ఉపయోగించే గణిత నమూనాల గురించి ఆయన విపులంగా తెలియజేశారు. అలాగే కణితి వృద్ధి, ప్రసరించే కణితి కణాలు, మెటాస్టాసిస్, క్యాన్సర్ చికిత్సలో ద్రవ యాంత్రిక శాస్త్రం యొక్క పాత్రను చర్చించారు. పెరిస్టాల్టిక్ పంపింగ్, ట్యూమర్ మోడలింగ్, స్ట్రీమ్ లైన్ విశ్లేషణ, నియంత్రణ సమీకరణాలు, జీవ ప్రవాహ ప్రవర్తనను అధ్యయనం చేయడానికి ఉపయోగించే విశ్లేషణాత్మక పద్ధతుల వంటి భావనలను కూడా పరిచయం చేశారు. బయోమెడికల్ పరిశోధనలో మెకానికల్ ఇంజనీరింగ్ యొక్క అంతర్విభాగ అనువర్తనాలపై ఈ ఉపన్యాసం విలువైన అంతర్దృష్టులను అందించింది. అలాగే వ్యాధి యంత్రాంగాలను అర్థం చేసుకోవడానికి, అధునాతన చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడానికి ద్రవ గతిశాస్త్రం ఎలా దోహదపడుతుందో విడమరచి చెప్పింది. ఈ కార్యక్రమాన్ని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, ప్రొఫెసర్ చిన్మయ ప్రసాద్ సమన్వయం చేశారు. ఆ విభాగాధిపతి డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవ, ప్రొఫెసర్ కె.మారుతి ప్రసాద్, ప్రొఫెసర్ ఎన్. వంశీకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థుల సమక్షంలో అతిథిని సత్కరించారు.



# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## బౌద్ధనగర్ డివిజన్‌లో మొక్క నాటి స్మరించుకున్న బీజేపీ నాయకులు

సికింద్రాబాద్, జూలై 6 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ నాయకులతో కలిసి బీజేపీ నాయకుడు మేకల కీర్తి హర్ష కిరణ్ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన స్మృత్యర్థం ఒక మొక్కను నాటారు. ఈ సందర్భంగా మేకల కీర్తి హర్ష కిరణ్ మాట్లాడుతూ, "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండకూడదు" అనే సిద్ధాంతంతో కాశ్మీర్ పూర్తి విలీనం, దేశ సమగ్రత కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. గొప్ప మేధావిగా, దార్శనిక నాయకుడిగా దేశ సేవలో ఆయన చూపిన మార్గం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయాదత్తు, హనుమంత్ ముదిరాజ్, మూల అరవింద్, సతీష్ నేతా, శ్యాంరాజ్, భిక్షపతి, సంగం జగదీశ్వర్ నేత, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# లాలాగూడ రైల్వే పట్టాల వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

సికింద్రాబాద్, జులై 6 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్--లాలాగూడ డౌన్ లైన్ రైల్వే మార్గంలోని కిలోమీటర్ నంబర్ 195/54-56 మధ్య సోమవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ప్రభుత్వ రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఉదయం 7.05 గంటలకు ముందు సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. అనారోగ్యం లేదా ఇతర సహజ కారణాల వల్ల మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడికానున్నాయి. మృతుడు గ్రే రంగు కోటు, బిస్కెట్ రంగు చొక్కా, నీలం రంగు గీతల లుంగీ ధరించి ఉన్నాడు. అతని కడుపు భాగంలో మచ్చ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే 94400 83160 లేదా 87126 58581 నంబర్లకు సమాచారం అందించాలని ప్రభుత్వ రైల్వే పోలీసులు ప్రజలను కోరారు.